# అధికార పార్టీకి కరీంనగర్‌లో కరువైన అభ్యర్థి

**• బీఆర్ఎస్ పార్టీకి కుటుంబ సభ్యులే పోటీకి దిక్కు • చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ**



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ

**గంగాధర, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా అధికార కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కరువయ్యారని గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసేందుకు కుటుంబ సభ్యులే దిక్కయ్యారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకురాలు బొడిగె శోభ విమర్శించారు. సోమవారం గంగాధర మండల కేంద్రం మధురానగర్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా గడపగడపకు బిజెపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొడిగె శోభ మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం ప్రజలు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు భారీ మెజార్టీ ఇచ్చారని మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టడంతో పాటు కరీం నగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని బొడిగె శోభ అన్నారు. భారతదేశం ఆర్థికంగా శక్తివంతమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేందుకు మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావడం ఎంతో అవసరం ఉందని బొడిగె శోభ పేర్కొన్నారు. వచ్చే నెల 13న జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించుకునే విధంగా కార్యకర్తలు నాయకులు తామే అభ్యర్థి అనుకొని ముందుండి ప్రచారం చేయాలని బొడిగె శోభ పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, జిల్లా కోశాధికారి వైద రామానుజం, మండల పార్టీ అధ్యక్షుడు కోల అశోక్ కిసాన్, మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తూము నారాయణ, మండల ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు, కార్యదర్శి బైరి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, సదాల భాస్కర్, పెరుక శంకర్, తూము కర్ణాకర్, పెరుక మహేష్, హర్ష రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మేనిఫెస్టోతో ప్రజలకు ఒరిగేదేమి లేదు

**• జడ్పీఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

**చిగురుమామిడి, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** బిజెపి పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోతో దేశ ప్రజలకు కొత్తగా ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎద్దేవా చేశారు. సోమవారం చిగురుమామిడిలో మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని, సామాన్య, నిరుపేద కుటుంబాలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతకు మొండి చేయి చూపిందని, పీఎం గ్రామీణ ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఒక్క పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టలేకపోయిందన్నారు. నోట్ల రద్దుతో నల్ల ధనాన్ని వెలికి తీస్తామని సంపన్న కుటుంబాలకు వైట్ మనీగా మార్చుకునే అవకాశమిచ్చిందన్నారు. జన ధన్ పేర నిరుపేద కుటుంబాలకు బ్యాంకు ఖాతలు తెరిపించి ఆర్థిక సాధికారత కల్పిస్తామన్న మాటలు భూటకమేనన్నారు. దేశ సంపాదనంతా ఆదానికి, అంబానికి దోచిపెట్టి, మతం పేరుతో యువత భవిష్యత్తులో విషం చిమ్ముతుందన్నారు. ఒకవైపు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్న బిజెపి పార్టీ అంబేద్కర్ జయంతి రోజే మెనిఫెస్టోను విడుదల చేయడం మహనీయున్ని అవమాన పరిచడమేనన్నారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ, రాముని పేరు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. దేశానికి ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీయేనని, కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## పర్వతం మల్లేశంకు ఇన్‌చార్జి బాధ్యతలు

**కరీంనగర్ సిటి,ఏప్రిల్15 (ప్రభన్యూస్):**
కరీంనగర్ నగరం 19 వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జిగా పర్వతం మల్లేశంను నియమిస్తూ కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. 19 వ డివిజన్ పరిధిలోని బుడగ జంగాల కాలనీ కి చెందిన మల్లేశం సేవలను, బుడగ జంగాల హక్కుల కోసం, కాలనీ అభివృద్ధికోసం చేస్తున్న పోరాటనికి గుర్తింపుగా మల్లేశంకు బాధ్యతలు అప్పగించినట్టు పురమల్ల శ్రీనివాస్ తెలిపారు.

## కాంగ్రెస్ హామీలు బీజేపీ రాజకీయాలతో విసుగు చెందిన ప్రజలు

**• చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



సమావేశంతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె

**గంగాధర, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు భారతీయ జనతా పార్టీ రాజకీయాలతో ప్రజలు విసుగు చెందారని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించడం జరుగుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రం మధురానగర్ లోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వినోద్ కుమార్ ను గెల్పించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఐదు నెలలు గడిచిన వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కులాలు మతాలు తప్ప పార్లమెంటు అభివృద్ధికి బండి సంజయ్ చేసింది ఏమీ లేదని రవిశంకర్ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బాధ్యతగా పనిచేసి గడపగడపకు సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు వేసేలా ప్రజలను చైతన్యం చేయాలని రవిశంకర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, పార్టీ సీనియర్ నాయకులు మహేషుని ఈశ్వరయ్య, వేముల అంజి, గంగాధర రాజయ్య, అట్ల రాజిరెడ్డి, మామిడిపల్లి అఖిల్, దూలం శంకర్ గౌడ్, రామిడి సురేందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో వీడ్కోలు హంగామా

**కరీంనగర్, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆడియో 2024 పేరిట ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తవుగానే సమయాన్ని వృధా చేయకుండా వివిధ రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని దీని సాధించడానికి నిరంతర కృషి అవసరమని తెలిపారు. అకాడమిక్ కోఆర్డినేటర్ బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏవో బి. శ్రవణ్ కుమార్, బి. రామేశ్వరరావు వివిధ విభాగదీపతులు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్‌సీ జిల్లా కార్యదర్శిగా హన్మయ్య

**కరీంనగర్ సిటి, ఏప్రిల్ 15 (ప్రభ న్యూస్):** జాతీయ మానవ హక్కుల కాన్ఫిడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మాతంగి హన్మయ్య ను నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.ఖిల్ రాజు తెలిపారు. మూడేళ్ల పాటు వారు ఈ పదవిలో నిబద్దతో పనిచే యాలని, మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆదేశించారు. తన నియమాకానికి సహకరించిన విఎల్ రాజుకు హన్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతలు సమర్థవంతంగా అమలు చేస్తానని హమీ ఇచ్చారు. హన్మయ్య నియమాకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బండి సంజయ్‌ని గెలిపించుకుందాం



ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

**చిగురుమామిడి, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి పార్టీ అభ్యర్థి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను మరోసారి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సోమవారం గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తలు నాయకులు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలను నిండా ముంచిందని, బీఆర్ఎస్ మాయమాటలు ఎవరు నమ్మొద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, జిల్లా అధికార ప్రతినిధి పోన్నం శ్రీనివాస్, పోలోజు సంతోష్, ఓబీసీ మర్చ మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు పైడిపల్లి అంజయ్య, అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు కంది శంకర్ పటేల్, రఘునాథచారి, పడాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, మాడిశెట్టి కిరణ్, గూళ్ల సంపత్, చామకూర చంద్రశేఖర్ రెడ్డి, మామిడి రమేష్, ఆరెళ్ల శ్రీనివాస్, నీలసునీల్, నేదునూరి సంపత్, బుర్ర సతీష్, దొంత కర్ణకర్, గందెచిరం జీవి, మాజీ ఎంపిటిసి పైడిపల్లి మల్లేశం, నర్రా చంద్రారెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడియాల రవీందర్ రెడ్డి, గూళ్ల స్వామి, మాడిశెట్టి స్వామి, పాల్గొన్నారు.

## టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** నేషనల్ ఇనిస్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హస్పిటాలిటీ మేనేజ్మెంట్ (నిథమ్) గచ్చి బౌలి, హైదరాబాద్ లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణా ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిదిమ్ లో ఇంటర్, డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, టూరిజం, హస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు దేశంలోని హస్పిటాలిటీ ఇండస్ట్రీ లో అనేక అవకాశాలు లభిస్తాయి. జాతీయ స్థాయి విద్యా విధానంతో నిథిమ్ లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందిస్తున్నది. అడ్మిషన్, ఇతర వివరాలకు జిల్లా పర్యటక శాఖ కార్యాలయం, కరీంనగర్ లో గాని, జిల్లా పర్యాటక శాఖ అధికారి 9440816070 లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## మోడీ చేసిన అభివృద్ధిని చూసి.. ఓటేయండి

**ఇల్లందకుంట, ఏప్రిల్ 15 (ప్రభన్యూస్):** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ పాలనలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి.. కమలం గుర్తుకు ఓటు వేయాలని బీజేపీ నాయకులు మట్ట పవన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మద్దతుగా మండలంలోని కనగర్తి గ్రామంలో బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రంలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బండి సంజయ్ కుమార్ గత ఐదేళ్లలో కేంద్రం నుండి కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రజలకు వివరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కమలం నువ్వు గుర్తుకు ఓటు వేసి బండి సంజయ్‌ని ఎంపీగా గెలిపించాలని కోరారు. దేశం మొత్తం మళ్లీ మోడీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని, గ్రామంలో కూడా బిజెపికి ఓటు వేసి బండి సంజయ్ గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో కనగర్తి గ్రామ బిజెపి నాయకులు ఈరబోయిన సతీష్, మట్ట బాల్‌రెడ్డి, బండి రాజు, బండి తిరుపతి, పోలు సంపత్, బచ్చలి రాజ మహేందర్, కంచం సాంబయ్య, సుధాకర్, భాస్కర్, సతీశ్, సమ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం

**వీణవంక, ఏప్రిల్ 15 (ప్రభ న్యూస్):** వీణవంక మండల పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడ్డి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ తరుపున రూ. 3350 లతో పాటు 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, మందల అనిల్ కుమార్ రెడ్డి, మడ్డి వర్షిత్, గిరవెన మహేందర్, రాచర్ల శివ (గ్యాస్), తటికంటి తిరుపతి, మదుగురి నరసింహారెడ్డి, గంగాడి రాజా రెడ్డి, మడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



డబ్బులు అందజేస్తున్న నాయకులు

## ఘనంగా కనపర్తి గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు

**వీణవంక, ఏప్రిల్ 15 (ప్రభ న్యూస్):** వీణవంక మండలం కనపర్తి గ్రామంలో శనివారం ప్రారంభమైన భూలక్ష్మి మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా ఆదివారం గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో హుమాది పూజ కార్యక్రమాలు, గ్రామ మహిళలచే కలశం పూజకార్యక్రమం, గ్రామదేవతల అభిషేకం హుమం, గ్రామదేవతలకు గ్రామ ప్రజల చేత అభిషేకం, అర్చన జరిపిస్తూ, గోత్రనామాలతో సంకల్పాలు చెబుతూ, బొడ్రాయి, గజస్తంభం ఉత్సవాలు ప్రతిష్ట ఉత్సవాలు కనుల పండగగా జరుపుకున్నారు. గ్రామదేవతల ఆశీర్వాదంతో గ్రామం సుభిక్షంగా ఉండి పాడి పంటలు పండాలని దేవతలను గ్రామంతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని, సుఖ శాంతులతో, సిరిసంపదలు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.04.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు. వేలం 29.04.2024న మ॥03.00గం॥ల నుండి సా॥5.00గం॥ల వరకు ఆన్‌లైన్ లో https://egold.auctiontiger.net పై నిర్వహించబడును.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 101042517418 | గొస్కుల సహన | తండ్రి గొస్కుల మధు | ఇంటి నెం.1 129 తెనుగు వాడ, హుజురాబాద్ మండలం కరీంనగర్, తెలంగాణ-505468 | 19-08-2023 | 112,223.11 |

**వేలం తేది : 29.04.2024న మ॥3.00గం॥లకు**

ఏటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్